www.prajasakti.com

ప్రజాశక్తి

బుధవారం 14 జూన్ 2023

మోడీ విధానాలకు నిరసనగా

జులై 18న ఢిల్లీలో జాతీయ సదస్సు

సిఐటియు జాతీయ అధ్యక్షురాలు డాక్టర్ హేమలత

ప్రజాశక్తి- తిరుపతి బ్యూరో: మోడీ ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలైన రైల్వే, విద్యుత్ రంగాలను ప్రైవేటీకరణ పేరుతో అమ్మకానికి పెట్టడాన్ని నిరసిస్తూ జులై 18వ తేదీన ఢిల్లీలోని హరి కిషన్‌సింగ్ సూర్జిత్ భవన్‌లో జాతీయ సదస్సును నిర్వహిస్తున్నట్టు సిఐటియు అఖిలభారత అధ్యక్షురాలు డాక్టర్ కె.హేమలత ప్రకటించారు. తిరుపతిలో జరుగుతున్న సిఐటియు రాష్ట్రకమిటీ సమావేశంలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈసందర్భంగా డాక్టర్ హేమలత మాట్లాడుతూ దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం తాజాగా రైల్వేరంగాన్ని అమ్మకానికి పెట్టిందని, విద్యుత్ రంగంలో సమాజానికి దుష్పరిణామాలు కలిగించే విధంగా అమ్మకానికి పెట్టటాన్ని నిరసిస్తూ దేశవ్యాప్తంగా ఉద్యమాలకు సిఐటియు పిలుపునిచ్చిందని వివరించారు. జులై 18 తర్వాత దేశవ్యాప్తంగా దశల వారీ ప్రచార కార్యక్రమాలను చేపట్టి ఆగస్టు 9 నుంచి 14వ తేదీ వరకు దేశంలోని అన్ని జిల్లాలలో కనీసంగా రెండు రోజుల నుంచి వారం రోజుల వరకు ధర్నాల నిర్వహణకు పిలుపునిస్తున్నామని ప్రకటించారు. ఈ కార్యక్రమం జయప్రదం కోసం వివిధ జాతీయ కార్మిక సంఘాలను సంప్రదిస్తున్నామని తెలిపారు. దేశంలో మతం పేరుతో ఉద్రిక్తతలను రెచ్చగొట్టి దాని నుంచి లబ్ధి పొందాలనుకున్న బిజెపి ప్రయత్నాలు విఫలమవుతున్నాయని, తాజాగా కర్ణాటక ఫలితాలే ఇందుకు నిదర్శనమని అన్నారు. బిజెపి విధానాలను అడ్డుకోకుంటే ప్రభుత్వ రంగం దేశంలో అదశ్యం అవుతుందని ఆమె హెచ్చరించారు. అన్ని స్థాయిలలోని కార్మికులు, కష్టజీవులు ఒక్కటై ప్రభుత్వ విధానాలపై పెద్దఎత్తున పోరాడాలని పిలుపునిచ్చారు. సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ నర్సింగరావు ప్రసంగిస్తూ రాష్ట్రంలో జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం కాంట్రాక్ట్ కార్మికులకు ద్రోహం చేసిందని తీవ్రస్థాయిలో విమర్శించారు. ఎన్నికలకు ముందు రెగ్యులరైజ్ చేస్తానని చెప్పి ఇప్పుడు కుంటిసాకులు చెబుతున్నారని ఉద్యోగ ఖాళీలు లేవని అంటున్నారని, వేతనాలు పెంచకుండా, ఉద్యోగ భద్రత కల్పించకుండా, చట్టాల స్పూర్తికి విరుద్ధంగా వ్యవహరిస్తూ జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం కాంట్రాక్టు కార్మికులకు ద్రోహం చేసిందని విమర్శించారు. తిరుమల తిరుపతి దేవస్థానంలో అటవీ కార్మికులు 950 రోజులుగా రిలేనిరాహార దీక్షలు చేస్తుంటే పట్టించుకోకపోవడం దారుణమని విమర్శించారు. ఈ సమస్యలన్నింటిపై జూన్ 18వ తేదీన విజయవాడలో రాష్ట్రస్థాయిలో సదస్సును నిర్వహించి కార్యాచరణ ప్రకటిస్తామని నర్సింగరావు తెలిపారు. సిఐటియు ఆధ్వర్యంలో నిర్వహించిన మున్సిపల్ కార్మికుల ప్రచారజాతకు అపూర్వమైన స్పందన లభించిందని తెలిపారు. మున్సిపల్ కార్మికుల సమస్యలపై ఇతర సంఘాలతో చర్చించి కార్యాచరణ ప్రకటిస్తామని తెలిపారు. అంగన్ వాడీలకు రాష్ట్ర ప్రభుత్వం అన్యాయం చేసిందని, పోరాడుతుంటే నిర్బంధానికి పూనుకుంటున్నారని, కనీసం ప్రజాస్వామ్యయుతంగా చర్చలకు రావడంలేదని, దీనిని సహిస్తూ ఊరుకునే ప్రశ్నలేదని నర్సింగరావు హెచ్చరించారు. అంగన్వాడీలకు జరుగుతున్న అన్యాయంపై ఆంధ్రప్రదేశ్‌లో పెద్దఎత్తున పోరాటానికి సిఐటియు పూనుకుంటుందని హెచ్చరించారు. తక్షణం ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి కార్మిక సమస్యలపై చర్చించటానికి అఖిలపక్ష కార్మిక సంఘాలను పిలవాలని, తాము చెప్పే సమస్యలను ఆలకించాలని విజ్ఞప్తి చేశారు. దశాబ్ద కాలానికి పైగా కనీస వేతనం పెంచకుండా 70కి పైగా షెడ్యూల్డ్ పరిశ్రమల్లోని లక్షలాది మంది కార్మికులకు ప్రభుత్వం నష్టం చేసిందని వివరించారు. పోలవరం నిర్వాసితులకు మద్దతుగా జరిగే పాదయాత్రకి సిఐటియు సంఘీభావం ప్రకటిస్తున్నదని ప్రకటించారు. జూన్ 14వ తేదీన ప్రపంచ రక్తదాన దినాన్ని పురస్కరించుకొని అన్ని జిల్లాల్లో సిఐటియు కార్యకర్తలు రక్తదానం చేస్తారని ప్రకటించారు. జూన్, జూలై నెలలలో శ్రామిక మహిళా సమస్యలపై అన్ని జిల్లాల్లో సదస్సులు నిర్వహించనున్నట్టు ప్రకటించారు. విశాఖ ఉక్కు పరిశ్రమ పోరాటానికి మద్దతుగా రాష్ట్రంలో గుంటూరు, నరసరావుపేటలలో రైతు సంఘాల ఆధ్వర్యంలో రౌండ్‌టేబుల్ సమావేశాలు నిర్వహిస్తున్నారని తెలిపారు. అంగన్వాడీల సమస్యల పరిష్కారం కోసం జూలై 10న అన్ని కలెక్టరేట్ల వద్ద జరిగే అంగన్వాడీల ధర్నాలకు సిఐటియు సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నదని తెలిపారు. ఈ సమావేశానికి సిఐటియు రాష్ట్ర నాయకులు ఏవి నాగేశ్వరరావు అధ్యక్షత వహించారు.

హాజరైన ప్రతినిధులు

నాణ్యతతో పనులను పూర్తి చేయండి

నాడు-నేడు పనులను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: ప్రతి సచివాలయ పరిధిలో సంక్షేమ పథకాలకు సంబంధించిన అర్హుల, అనర్హుల జాబితాలను కచ్చితంగా ప్రదర్శించాలని జిల్లా కలెక్టర్ సగిలి షన్మోహన్ పేర్కొన్నారు. మంగళవారం కలెక్టర్ క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా తవణంపల్లి, ఐరాల మండలాలలో విస్తతంగా పర్యటించి పలు అభివద్ధి సంక్షేమ కార్యక్రమాల అమలు తీరును పరిశీలించారు. పర్యటనలో భాగంగా మొదట తవణంపల్లి మండలం నల్లిశెట్టిపల్లి సచివాలయంలో ఆకస్మిక తనిఖీలు చేశారు. ఈసందర్భంగా పలు పథకాలకు సంబంధించిన అర్హుల, అనర్హుల జాబితాలను కచ్చితంగా ప్రదర్శించాలని సచివాలయ సిబ్బందిని ఆదేశించారు. సచివాలయ సిబ్బంది సమయపాలన పాటించాలని, పంచాయతీ సెక్రెటరీ ఈవిషయంలో మరింత బాధ్యతగా వ్యవహరించాలని తెలిపారు. వాలంటీర్లు వారికి కేటాయించిన విధులను సక్రమంగా నిర్వర్తించేలా చూడాలన్నారు. అనంతరం ఆర్‌బికె పరిధిలో రైతులకు అందిస్తున్న సేవల గురించి ఆరా తీశారు. రైతులకు లాభసాటి సాగుకు అవసరమైన మెలకువలపై రైతులకు అవగాహన పెంచాలని కలెక్టర్ సిబ్బందిని ఆదేశించారు. అంగన్వాడీ కేంద్రానికి వచ్చే పిల్లలకు, గర్భవతులు, బాలింతలకు పోషక విలువలతో కూడిన ఆహారాన్ని అందించాలనన్నారు. జల్ జీవన్ మిషన్‌లో భాగంగా నిర్మిస్తున్న వాటర్ ట్యాంక్ పనులను త్వరితగతిన పూర్తిచేయాలని ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులకు సూచించారు. తదుపరి హౌసింగ్ లేఔట్‌ను పరిశీలించగా ఈ లేఅవుట్‌లో 46 ఇండ్లు మంజూరు కాగా 14 ఇండ్లు పూర్తి కావడం జరిగిందని, మిగిలిన ఇండ్లు వివిధదశల్లో కలవని హౌసింగ్ అధికారులు కలెక్టర్‌కు వివరించారు. ఇండ్ల నిర్మాణాల కొరకు రుణాలు పొందిన వారు రుణాలను సరిగ్గా చెల్లించకపోవడంతో తిరిగి రుణాలు మంజూరు చేసేందుకు ఇబ్బందిగా ఉన్నదని అధికారులు కలెక్టర్‌కు వివరించగా తీసుకున్న రుణాలను తిరిగి సక్రమంగా చెల్లించడం ద్వారా తిరిగి రుణాల మంజూరుకు అవకాశం ఉంటుందని లబ్ధిదారులకు కలెక్టర్ సూచించారు. పురోగతిలో లేని ఇండ్లను పురోగతిలోకి తీసుకొని వచ్చేందుకు ప్రజాప్రతినిధులను భాగస్వామ్యం చేసుకొని పురోగతి సాధించాలని ఇంజనీరింగ్ అసిస్టెంట్లను ఆదేశించారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను ఎంపి ఎలిమెంటరీ స్కూల్‌లో జరుగుతున్న నాడు-నేడు పనులను పరిశీలించి పనులను నాణ్యతతో పూర్తి చేయాలన్నారు. కలెక్టర్ వెంట ఎంపీడీఓ హరి ప్రసాద్, తహసీల్దార్ సుశీలమ్మ, హౌసింగ్ డీఈ నాగరాజ, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ శ్రీనివాసులు, ఎంఈఓ శంకరయ్య, అధికారులు పాల్గొన్నారు.

అబ్బురపరచిన ఆర్‌కే

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: ఇంటర్ సప్లమెంటరీ, బెటర్‌మెట్ ఫలితాలో రుక్మిణి కృష్ణస్వామి విద్యార్థులు అన్ని గ్రూపుల్లో రాష్ట్ర, జిల్లాస్థాయిలో మార్కులు సాధించి నగర స్థాయిలో అత్యధిక మార్కులు సాధించారని కళాశాల కరెస్పాండెంట్ డికె.బద్రినారాయణ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. తమ కళాశాల విద్యార్థులు జూనియర్ ఎంఈసిలో ఎం.చేతన 493 మార్కులు సాధించి రాష్ట్ర, జిల్లాస్థాయిలో టాప్‌గా నిలిచారన్నారు. అలాగే హేమంత్ 484, తేజశ్విని 481, దుర్గాప్రియ 477, రామ్‌చర్ 476, భవ్య 474 జూనియర్ ఎంపిసిలో సుష్మిత 465, మౌనికా శ్రీ 464, జ్ఞానేశ్వర్ 463, దీక్షితా సాయిశ్రీ 462, జోషితా 461, పృథ్వీ 460 జూనియర్ బైపిసి లోహిత్‌ప్రియ 418, జూనియర్ సిఈసి పూజ 436మార్కులు సాధించారు. ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను కరెస్పాండెంట్ బద్రినారాయణ, ప్రిన్సిపాల్ రమేష్‌బాబు అభినందించారు.

టాప్ మార్కులు సాధించిన చేతన

డాక్టర్ విట్‌లో విజయం విజయభేరి

ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులతో డాక్టర్ శైలజామూర్తి

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: మంగళవారం విడుదల చేసిన సప్లమెంటరీ, డాక్టర్ విట్ ఫలితాల్లో విజయం జూనియర్ కళాశాల విద్యార్థులు విజయభేరి మ్రోగించారని విజయం విద్యా సంస్థల అధినేత డాక్టర్ తేజోమూర్తి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రథమ సంవత్సరం ఫలితాల్లో ఎంపిసి విభాగంలో తనుశ్రీ 465, జగదీష్ చంద్రప్రసాద్ 460, విశ్వజిత్ 460 సాధించగా డాక్టర్ విట్‌లో 29 మంది విద్యార్థులు వందశాతం ఉత్తీర్ణత సాధించారని పేర్కొన్నారు. డాక్టర్ విట్ ప్రారంభించిన మొదటి సంవత్సరంలోనే వందశాతం ఉత్తీర్ణత సాధించడం తమ కళాశాల విద్యాప్రమాణాలకు నిదర్శమని తెలిపారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను విజయం అకడమిక్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ శైలజామూర్తి, కళాశాల ప్రిన్సిపాల్ జీవరత్నం, అధ్యాపక బృందం అభినందించారు.

పిఎస్‌ఎన్ వివేకానంద ఉత్తమ ఫలితాలు

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: మంగళవారం విడుదల చేసిన ఇంటర్ సప్లమెంటరీ ఫలితాల్లో శ్రీ పిఎస్‌ఎన్ వివేకానంద జూనియర్ కళాశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారని కరెస్పాండెంట్ సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. తమ కళాశాల విద్యార్థులు ఎంపిసి విభాగంలో నిహిత్ 466, తనుశ్రీ 466, పవన్ 465, రిత్విక్‌రాజ్ 465, చాందిని 464 సాధించగా, జూనియర్ బైపిసిలో మౌనికా శ్రీ 432, వైషవి 424, సుప్రియ 415, జూనియర్ సిఈసి సయ్యద్ మున్న 459, జూనియర్ ఎంపిసిలో 31మంది విద్యార్థులు 460 మార్కులకు పైగా సాధించి మరోసారి ప్రభజనం సృష్టించారని పేర్కొన్నారు. ఈఫలితాలు సాధించిన విద్యార్థులు, తల్లిదండ్రులు, అధ్యాపకులను కళాశాల కరెస్పాండెంట్ సత్యనారాయణ, ప్రిన్సిపాల్ నాగరాజుశెట్టి అభినందించారు.

ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులు

టౌన్ టాపర్‌గా శ్రీ వివేకానంద

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: జూనియర్ ఇంటర్ సప్లమెంటరీ ఫలితాల్లో టౌన్ టాపర్‌గా శ్రీవివేకానంద జూనియర్ కళాశాల నిలిచిందని కళాశాల కరెస్పాండెంట్లు మహేంద్ర కుమార్, భాస్కర్ నాయుడు మంగళవారం ఓప్రకటనలో తెలిపారు. ప్రథమ సంవత్సరం ఎంపిసిలో తరుణ్‌కుమార్ 466, హర్షవర్ధన్ 466, పావని 465, జాహ్నవి 465, సుధా 464, చందనా 464, పూజిత 463, దుర్గశ్రీ 462, దర్శిణి 462, పూజిత 461, సుజిత్ 461, జోహ్నవి 460. జూనియర్ బైపిసి ఫాతీమహుస్రా 436, కావేరి 430, భవ్యశ్రీ 426, మేనకా మెర్లిన్ 421. జూనియర్ సిఈసి ఖాదీర్ వెల్లిన్ 468, జశ్వంత్ 460, లక్ష్మి సాహితీ 455, జ్ఞానేష్ 408 సాధించారని పేర్కొన్నారు. విద్యార్థులను మహేంద్రకుమార్, భాస్కర్‌నాయుడు అభినందించారు.

ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను అభినందిస్తున్న కళాశాల కరెస్పాండెంట్లు

సిఎం పర్యటన ఏర్పాట్ల పరిశీలన

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: రాష్ట్ర ముఖ్యమంత్రి జిల్లా పర్యటన నేపథ్యంలో మంగళవారం గుడిపాల మండలం చీలాపల్లి సిఎంసిలో హెలిప్యాడ్, మెడికల్ కాలేజీ భూమిపూజకు సంబంధించి ముందస్తు ఏర్పాట్లను కలెక్టర్ సగిలి షన్మోహన్ పరిశీలించారు. ఏర్పాట్ల పరిశీలనలో కలెక్టర్ వెంట జిల్లా జాయింట్ కలెక్టర్ పి.శ్రీనివాసులు, డిఆర్‌ఓ ఎన్.రాజశేఖర్, ఇంచార్జి డిఎంఅండ్ హెచ్‌ఓ డాక్టర్ రాజశేఖర్‌రెడ్డి, గుడిపాల తహసీల్దార్ రాజేంద్రప్రసాద్, అధికారులు పాల్గొన్నారు.

సిఎం పర్యటన ముందస్తు ఏర్పాట్లు పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్

పక్కాగా సిఎం పర్యటన ఏర్పాట్లు

రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి చిత్తూరు పర్యటన సందర్భంగా నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలని నగర కమిషనర్ డాక్టర్ జె.అరుణ అధికారులను ఆదేశించారు. మంగళవారం మధ్యాహ్నం నగరపాలక సంస్థ శాఖాధికారులతో సీఎం పర్యటన ఏర్పాట్లపై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో నగరంలో పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. సీఎం పర్యటించే ప్రాంతాలు, మార్గాల్లో పారిశుధ్య పర్యవేక్షణ కోసం ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని అన్నారు. బ్యానర్లు, పోస్టర్లు తొలగించాలన్నారు. సీఎం సభకు వచ్చే ప్రజల కోసం తాగునీటి ఏర్పాట్లు పక్కాగా చేపట్టాలన్నారు. నిర్దేశించిన ప్రాంతాల్లో మొబైల్ మరుగుదొడ్ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కార్యక్రమంలో సహాయ కమిషనర్ గోవర్ధన్, ఎంహెచ్వో డాక్టర్ లోకేష్, ఏసీపీ రామకష్ణుడు, ఎంఈ వెంకట ప్రసాద్, మేనేజర్ ఉమామహేశ్వర్ రెడ్డి, సీఎంఎం గోపి, అధికారులు పాల్గొన్నారు.

పోలీస్ మృతుల కుటుంబాలకు ఆర్థికసాయం

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్

చిత్తూరు ఆర్మ్ రిజర్వులో ఏఆర్ఎస్‌ఐగా పనిచేస్తూ అక్టోబర్ 9 2021లో అనారోగ్యంతో మృతిచెందిన పిఎస్.మహమూద్ సతీమని అయేషాకి స్థానిక ఎస్పీ క్యాంపు కార్యాలయంలో జిల్లా ఎస్పీ రిశాంత్ రెడి ఐడిఆర్‌ఎఫ్ ఫండ్ రూ.1,00,000లు, ఫ్లాగ్ ఫండ్ రూ.25,000లు, విడో ఫండ్ నుండి రూ.50,000ల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పి చనిపోయిన వారి కుటుంబ సభ్యులకు భరోసా ఇస్తూ పోలీస్ డిపార్టుమెంటు తరపున వారి కుటుంబానికి అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు.

ఆర్థిక సాయం అందిస్తున్న ఎస్పీ

వైసీపీ పేదల ప్రభుత్వం: డిప్యూటీ సిఎం



చెక్కును అందజేస్తున్న డిప్యూటీ సిఎం నారాయణస్వామి

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి పేర్కొన్నారు. మంగళవారం స్థానిక జాయింట్ కలెక్టర్ మీటింగ్ హాల్‌లో స్థానిక ఎమ్మెల్యే అరణి శ్రీనివాసులు, జేసి పి.శ్రీనివాసులు, అడిషనల్ ఎస్పీ శ్రీలక్ష్మి, డిఆర్డీఏ పిడి తులసిలతో కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా గంగాధర నెల్లూరు నియోజకవర్గం పరిధిలోని కార్వేటినగరం మండలంలో నాటుసారా వత్తిని జీవనంగా చేసుకున్న వారిని ఆ వత్తి నుంచి బయటకు తీసుకురావడానికి, ఉపాధి కల్పించేందుకు పరివర్తన కార్యక్రమంలో భాగంగా ఉన్నతి పథకంతో వారికి జీవనోపాధిని కల్పించేందుకు గుర్తించిన లబ్ధిదారులకు జిల్లా గ్రామీణాభివద్ధి సంస్థ ద్వారా చెక్కుల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈసందర్భంగా ఉపముఖ్యమంత్రి మాట్లాడుతూ ఈ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలు అభివద్ధి చెందాలన్నదే రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి ముఖ్య ఉద్దేశమన్నారు. అందుకోసం ప్రభుత్వం అనేక సంక్షేమ, అభివద్ధి కార్యక్రమాలను అమలు చేయడం జరుగుతుందన్నారు. సారాయి తయారీని మాన్పించి మీలో మార్పు రావడానికి రాష్ట్ర ముఖ్యమంత్రితో చర్చించడంతో వారు సానుకూలంగా స్పందించి రుణాలు మంజూరు చేయడం జరిగిందన్నారు. మీరందరూ ప్రభుత్వం అందజేసే ఆర్థిక సహాయంతో ఆవులు గొర్రెలు, మేకలు పట్టుకోవడంతో అధిక ఆదాయం పొందవచ్చునని దీని ద్వారా మీ కుటుంబాలు అభివద్ధి చెందాలని తెలిపారు. జిల్లా గ్రామీణాభివద్ధి సంస్థ ద్వారా గంగాధరనెల్లూరు నియోజకవర్గం పరిధిలోని 42మంది పరివర్తన లబ్ధిదారులకు 30లక్షల 50 వేలు రూపాయలు ఆర్థిక సాయంకు చెందిన మెగా చెక్కును లబ్ధిదారులకు అంద జేశారు.

తాగునీటి మోటార్ల కొనుగోలుకు ఆమోదం

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: నగరపాలక సంస్థ స్టాండింగ్ కమిటీ సమావేశం మంగళవారం నగరపాలక కార్యాలయంలో జరిగింది. నగర మేయర్ ఎస్.అముద, కమిషనర్ డాక్టర్ జె.అరుణ, స్టాండింగ్ కమిటీ సభ్యులు, డిప్యూటీ మేయర్ ఆర్.చంద్రశేఖర్, ఆర్‌జి.శ్రీకాంత్, సి.శోభ, బి.పూర్ణచంద్రరావు సమావేశంలో పాల్గొన్నారు. స్టాండింగ్ కమిటీ సమావేశంలో భాగంగా అజెండా అంశాలుగా.. మిషన్ లైఫ్ కార్యక్రమంలో భాగంగా వాయు కాలుష్యాన్ని తగ్గించే చర్యల్లో భాగంగా నగరపాల సంస్థ వినియోగిస్తున్న పెట్రోల్ /డీజిల్ కార్ల స్థానంలో రెండు ఎలక్ట్రిక్ కార్లను కొనుగోలు చేయుటకు స్టాండింగ్ కమిటీ ఆమోదించింది. జాతీయ స్వచ్ఛమైన గాలి కార్యక్రమంలో భాగంగా 2022- 23 సంవత్సరంలో మంజూరైన నిధులు ఖర్చు చేయుటకు, సాధారణ నిధుల నుండి తాగునీటి మోటార్లు కొనుగోలు చేయడానికి ఆమోదముద్ర వేశారు. టేబుల్ అజెండా ద్వారా తిరుపతి చిత్తూరు మార్గంలో ఆర్చ్ నిర్మాణానికి, సబ్మెర్సిబుల్ పంపుసెట్ల కొనుగోలుకు, పలు వార్డుల్లో సీసీ రోడ్ల నిర్మాణానికి స్టాండింగ్ కమిటీ ఆమోదించింది. సహాయ కమిషనర్ గోవర్ధన్, ఎంఈ వెంకట ప్రసాద్, ఎంహెచ్వో డాక్టర్ లోకేష్, ఏసీపీ రామకష్ణుడు, మేనేజర్ ఉమామహేశ్వర్ రెడ్డి, సీఎంఎం గోపి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

నేటి నుంచి కుప్పంలో చంద్రబాబు పర్యటన

జోష్‌లో టిడిపి కార్యకర్తలు

బాబు సమక్షంలో పార్టీలో చేరనున్న పలువురు నేతలు

ప్రజాశక్తి- గుడిపల్లి: తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, కుప్పం నియోజకవర్గ శాసనసభ్యులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మూడు రోజుల కుప్పం పర్యటన ఖరారైంది. నేటి నుంచి 16వ తేదీ వరకు ఆయన కుప్పం నియోజకవర్గంలో పర్యటించనున్నారు. బుధవారం ఉదయం హైదరాబాద్ విమానాశ్రయం నుండి బయలుదేరి బెంగళూరు విమానాశ్రయానికి చేరుకుంటారు. అక్కడి నుండి బెంగళూరులో నివాసం ఉంటున్న మదనపల్లి మాజీ శాసనసభ్యులు శంకర్ యాదవ్ ఇంటికివెళ్లి ఆయనను పరామర్శించనున్నారు. అనంతరం బెంగళూరు నుంచి రోడ్డు మార్గం ద్వారా కుప్పం చేరుకోనున్నారు. అదేరోజు మధ్యాహ్నం 3 గంటలకు కుప్పంలోని బీసీఎన్ కళ్యాణ మండపంలో నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నేతలతో చంద్రబాబు సమావేశం కానున్నారు. అనంతరం రోడ్డు మార్గం ద్వారా స్థానిక ఆర్అండ్‌బి విశ్రాంతి భవనానికి చేరుకొని అక్కడ సేద తీరనున్నారు. 15వ తేదీన ఉదయం ఆర్అండ్‌బి అతిథిగహం వద్ద ప్రజల నుంచి వినతిపత్రాలు స్వీకరిస్తారు. బీసీఎన్ కళ్యాణ మండపంలో కార్యకర్తలు, నేతలు పార్టీ శ్రేణులతో సమావేశం నిర్వహించనున్నారు. పట్టణ కేంద్రంలోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద బహిరంగసభలో పాల్గొననున్నారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీలోకి చంద్రబాబు సమక్షంలో కాంగ్రెస్ పార్టీ ఏఐసీసీ కార్యదర్శి చిత్తూరు జిల్లా మాజీ డిసిసి అధ్యక్షుడు డాక్టర్ బిఆర్ సురేష్‌బాబు తన అనుచరులతో కలిసి పార్టీలో చేరనున్నట్లు వినికిడి. బహిరంగ సమావేశం అనంతరం మళ్లీ ఆర్అండ్‌బి అతిథి భవనానికి చేరుకుని రాత్రి అక్కడే బస చేయనున్నారు. మళ్ళీ 16వ తేదీ ఉదయం బీసీఎన్ కళ్యాణ మండపం చేరుకుని తెలుగుదేశం పార్టీ నేతలు కార్యకర్తలు అభిమానులు ఆ పార్టీ వివిధ అనుబంధవర్గాల నేతలతో పూర్తిస్థాయి పార్టీ సమావేశం నిర్వహించనున్నారు. అనంతరం రోడ్డుమార్గం ద్వారా క్రిష్ణగిరి హొసూరు మీదుగా బెంగళూరు విమానాశ్రయానికి చేరుకుంటారు. అయితే కుప్పం నియోజకవర్గంలో మూడు రోజులు చంద్రబాబు పర్యటన సందర్భంగా తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు నేతలు జోష్ నెలకొంది. కుప్పం నియోజకవర్గంలో ఈ దఫా చంద్రబాబు పలువురు కార్యకర్తలు నేతలకు దిశానిర్దేశం చేయనున్నట్లు ఆ పార్టీ శ్రేణులు తెలిపారు. ముఖ్యంగా రానున్న ఎన్నికలలో కుప్పం నియోజకవర్గం నుంచి లక్ష మెజారిటీయే లక్ష్యం అనే కార్యక్రమానికి చంద్రబాబు శ్రీకారం చుట్టనున్నారు. అంతేకాకుండా 175నియోజకవర్గాల్లో ఈసారి తెలుగుదేశం పార్టీ గెలవడానికి కుప్పం నుంచే తమ విజయ పతాకాన్ని ఎగిరేయాలని బలీయంగా నిర్ణయం తీసుకోనున్నట్లు తెలిసింది. ఎట్టి పరిస్థితుల్లోనూ కుప్పం నియోజకవర్గాన్ని వదులుకోకుండా ఉండేందుకు అన్ని రకాల వ్యూహాలను చంద్రబాబు ఈ మూడు రోజుల పర్యటనలో అమలు చేసే దిశగా ఉన్నట్లు ఆ పార్టీ వర్గాల సమాచారం.

ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు చర్యలు

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్

ట్రాఫిక్ డిఎస్పి విష్ణు రణధీర్ చిత్తూరు ట్రాఫిక్ క్రమబద్ధీకరణ కోసం చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. మంగళవారం స్థానిక డిఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ చిత్తూరు నగర కమిషనర్ సహకారం, జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు చిత్తూరు నగరంలో ట్రాఫిక్ క్రమబద్ధీకరణ కోసం చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా ఆంక్షలు పెడుతున్న ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నామని అన్నారు. ముఖ్యంగా ప్రైవేటు బస్సులు గాంధీ సర్కిల్ నుండి ఎమ్మెస్సార్ సర్కిలర్ వరకు నాలుగు చోట్ల ఆపడం ఇబ్బందికరంగా ఉన్నట్లు చెప్పారు. అందుకోసం ప్రైవేటు బస్సు యజమానులతో చర్చించామన్నారు. ప్రైవేటు బస్సులను ఒకే చోట ఉంచేలా పాత బస్టాండ్‌ను పరిశీలిస్తున్నట్లు తెలిపారు. నగరంలో ట్రాఫిక్ క్రమబద్ధీకరణ కోసం ప్రజలు సహకరించాలని కోరారు.

పంచాయతీరాజ్ కమిషనర్‌కు ఘనస్వాగతం

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: మంగళవారం తిరుపతిలో నిర్వహించిన ఓకార్యక్రమంలో పాల్గొనేందుకు విచ్చేసిన పంచాయతీరాజ్, రూరల్ డెవలప్మెంట్ కమిషనర్ సూర్యకుమారిని పద్మావతి అతిథి గృహంలో ఉమ్మడి జిల్లా పరిషత్ సీఈవో ప్రభాకర్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికారు. ఈసందర్భంగా ఉమ్మడి జిల్లా పరిషత్ ద్వారా జిల్లాలో పంచాయతీరాజ్ ద్వారా అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ప్రగతిని కమిషనర్‌కు వివరించారు.

సూర్యకుమారికి స్వాగతం పలుకుతున్న జడ్‌పి సీఈవో ప్రభాకర్‌రెడ్డి

పథకాల అమలుపై తనిఖీ

ప్రజాశక్తి-నగరి: ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల తీరుపై జగనన్న పథకాల ప్రత్యేక అధికారి వీర పాండ్యన్ మంగళవారం తనిఖీ చేశారు. పట్టణ పరిధిలోని నెత్తం కండ్రిగ, మేలపట్టులలో జరిగే రీసర్వేలో పాల్గొని సర్వే అంశాలపై సిబ్బందిని ఆరా తీశారు. ప్రస్తుతం ఏమేరకు సర్వే జరిగింది ఇంకా ఏమేరకు జరగాల్సి ఉందని అధికారులను అడిగి తెలుసుకున్నారు. రీ సర్వే ప్రయోజనాలను వివరించి రైతుల సమక్షంలోనే సర్వేను పూర్తిచేయాలని సూచించారు. నాగరాజు కుప్పం జగనన్న హౌసింగ్ కాలనీని పరిశీలించిన ఆయన అక్కడ కేటాయించిన ఇళ్లలో అధిక శాతం నివాసాలు పూర్తికావడంపై సంతృప్తి వ్యక్తం చేశారు. మిగిలిన నివాసాలను త్వరగా పూర్తిచేయించాలని అధికారులకు సూచించారు. నివాసితులకు ఎలాంటి సమస్యలు లేకుండా చూడాలన్నారు. టిఆర్ కండ్రిగలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను తనిఖీ చేసిన ఆయన మనబడి, నాడు–నేడు నిర్వహణ, మధ్యాహ్న భోజన సరకుల నిల్వలు, జగనన్న విద్యాకానుక పంపిణీ తదితర అంశాలపై ఆరా తీశారు. కార్యక్రమంలో ఆర్డీవో సుజన, డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ సర్వే ఆర్వీ ప్రసాద్, ఏపీసీ వెంకటరమణారెడ్డి, హౌసింగ్ డీఈ శంకరప్ప, ఎంఈవో శ్రీదేవి, ఆర్ఐ, సర్వే సిబ్బంది పాల్గొన్నారు.

చిరస్మరణీయుడు రెడ్డివారి ఓబుల్ రెడ్డి

ప్రజాశక్తి-పెద్దపంజాణి: మాజీ సమితి అధ్యక్షులు స్వర్గీయ రెడ్డి వారి ఓబుల్ రెడ్డి ప్రజల పక్షపాతి, చిరస్మరణీయుడని మాజీ ఇంటెలిజెన్స్ రెడ్డివారి సుబ్రహ్మణ్యం రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని గోనుమాకులపల్లి గ్రామానికి చెందిన రెడ్డి వారి ఓబుల్ రెడ్డి మొదటగా సర్పంచ్‌గా ఎన్నికై అనంతరం 1962లో పుంగనూరు సమితి అధ్యక్షులుగా ఎన్నికై రాజకీయ ప్రస్తావన సాగించారన్నారు. సమితి అధ్యక్షులుగా ఎన్నికైన రెడ్డివారి ఓబుల్ రెడ్డి ప్రస్తుత ఎంపీడీవో కార్యాలయం అందరికీ అందుబాటులో ఉంటుందని గ్రహించి భవనాలు నిర్మించి సమితి అధ్యక్షులుగా కార్యకలాపాలు సాగించారు. ఆయన అధ్యక్షులుగా ఉన్నప్పుడు పుంగనూరు సమితి పరిధిలోని అన్ని గ్రామాల్లో అభివద్ధికి కషి చేశారని అన్నారు. ప్రజల పక్షపాతిగా ప్రజల అభివద్ధికి కషిచేసిన చిత్తూరు జిల్లాలో మాజీ సమితీ అధ్యక్షులు రెడ్డివారి ఓబుల్ రెడ్డి పేరు తెలియని వారు ఉండరన్నారు. పుంగనూరు ప్రజలకు గ్రూపులు లేకుండా కులాలకు, మతాలకు పార్టీలకు అతీతంగా ఎన్నో సేవలు అందించిన రెడ్డివారి ఓబుల్ రెడ్డి విగ్రహాన్ని పక్కన పెట్టి మమ్మల్ని మా కుటుంబాన్ని బాధ కలిగించారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం నూతనంగా నిర్మించిన ఎంపీడీవో కార్యాలయ ఆవరణంలో రెడ్డివారి ఓబుల్ రెడ్డి కాంస్య విగ్రహాన్ని వెంటనే పునః ప్రతిష్టించాలి అని కోరారు.

శ్మశాన స్థలం ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి-పలమనేరు: వి.కోట మండలం కనుమనాయన పల్లి దళిత వాడకు సంబంధించిన శ్మశాన స్థలాన్ని ఆక్రమించుకున్న వారిపై చర్యలు చేపట్టాలని, శ్మశాన స్థలాన్ని సర్వే చేయించి కాంపౌండ్ ఏర్పాటు చేయాలని, అలాగే ప్రభుత్వానికి సంబంధించిన గయ్యాల భూములను కనుమ నాయనపల్లి దళితులకు భూ పంపిణీ చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ నాగరాజు డిమాండ్ చేశారు. అందులో భాగంగా మంగళవారం ఆర్డీవో కార్యాలయంలో ఆ నియోజకవర్గ కార్యదర్శి మద్దెల సుబ్రహ్మణ్యం, పట్టణ సిపిఐ కార్యదర్శి బుర్ర మంజునాథ బాబుల నాయకత్వంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు దాసరి చంద్రం, కనుమ నాయన పల్లి దళితులు నాగేశ్వరరావు, వెంకటేష్, అమ్రేష్, పథ్వి, మణి, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

నేడు గంగ జాతర

ప్రజాశక్తి-సోమల: మండల కేంద్రమైన సోమల పంచాయతీలో బుధవారం గంగ జాతర నిర్వహించేందుకు గ్రామ పెద్దలు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. మంగళవారం రాత్రి అమ్మవారి మట్టి విగ్రహాన్ని దిగువ వీధిలోని రామాలయం నుంచి పాత అమ్మయ్య వీధి మీదుగా అమ్మవారి పుట్టిల్లు అయిన రజకుల ఇంటికి వెళ్లి అక్కడ ఒడిబాల కట్టించుకొని తిరిగి ఊరేగింపుగా శివాలయం వద్దకు చేరుకుంటుంది. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన పందిలి వద్ద అమ్మవారిని ప్రతిష్టించి ఆసాది వారు రాత్రి మొత్తం అమ్మవారిపై పలు రకాల పాటలను పాడి ప్రజలకు వినిపిస్తారు. బుధవారం ఉదయం అమ్మవారికి నడివీధి పొంగళ్ళు సమర్పించడం, జంతుబలులను నిర్వహిస్తారు. ఆపై సాయంత్రం వరకు అమ్మవారి దర్శనాన్ని భక్తులకు కలుగజేసి రాత్రి 9 గంటలకు అమ్మవారి మట్టి విగ్రహాన్ని నీళ్లలో నిమజ్జనం చేసేందుకు తీసుకువెళ్తారు. దీంతో గంగ జాతర ముగుస్తుంది. కాగా బస్టాండ్ కూడలి నుంచి గ్రామం మొత్తం రంగురంగుల విద్యుత్ దీపాలతో అలంకరణలను ఏర్పాటు చేశారు.

బంగారుపాళ్యం: మండలంలోని తగవారిపల్లి పంచాయతీ ఇందిరమ్మ కాలనీలో మంగళవారం ఘనంగా గంగమ్మ జాతర ఉత్సవాలు

గ్రామస్తులు ప్రారంభించారు. ఈ సందర్భంగా అమ్మవారికి ఉదయం అంబళ్లు, సాయంత్రం పొంగళ్ళు పెట్టి మొక్కులు తీర్చుకున్నారు. కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే అభ్యర్థిని గెలిపించాలి



ప్రజాశక్తి-వెదురుకుప్పం: గంగాధర నెల్లూరు నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జ్‌గా డాక్టర్ థామస్‌ను నియమిస్తున్నట్లు ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు అచ్చెన్నాయుడు గత నెలలో ఓ ప్రకటనలో అధికారికంగా తెలియజేశారు. ఆయనది కార్వేటినగరం మండలంలోని అన్నూరు పంచాయతీ, అల్లాంగుంట గ్రామం. ఆయన ఓ పేద రైతు కుటుంబం నుంచి వచ్చి చెన్నైలో స్థిరపడ్డాడు.

చిత్తూరు, పూతలపట్టు, గంగాధర నెల్లూరు నియోజకవర్గాలలో టిడిపి ఇన్‌ఛార్జ్‌లు లేరు. దీంతో ఆయా నియోజకవర్గాలలో ఎవరి ఆధ్వర్యంలో పనిచేయాలో తెలియక టిడిపి శ్రేణులు ఆందోళన చేందేవారు. ఈ నేపథ్యంలో జీడీ నెల్లూరు నియోజకవర్గానికి మాత్రం రెండు సంవత్సరాల కాలం పాటు పాలసముద్రం మాజీ జడ్పిటిసి చిట్టి బాబు నాయుడు కోఆర్డినేటర్‌గా పార్టీ నియమించింది. అక్కడ ఎమ్మెల్యే స్థానం ఎస్సి రిజర్వ్ కావడంతో చిట్టి బాబుకు తాత్కాలికంగా నియోజకవర్గ బాధ్యతలను అప్పగించారు. దీంతో ఆయన నియోజకవర్గ పార్టీ అభివద్ధికి కషి చేశారు. ఈ క్రమంలో నియోజకవర్గానికి ఇన్ ఛార్జ్‌ని నియమించేటందుకు అధిష్టానం కసరత్తు చేసింది. నెల రోజుల కిందట నియోజకవర్గంలోని ఆరు మండలాల పార్టీ అధ్యక్షులు స్థానిక నాయకులతో కలిసి మాజీ మంత్రి అమర్‌నాథ్‌రెడ్డి, జిల్లా ఇన్‌ఛార్జ్ రవిచంద్రుడుతో కలిసి సమావేశమై ఒక నిర్ణయం తీసుకున్నారు. వీరందరూ పార్టీ సీనియర్లు, కార్యకర్తలతో కలిసి చంద్రబాబు నాయుడుని గత నెల జూన్‌లో సమావేశం అయ్యారు. ఆయన సమక్షంలో నేతలు సమావేశమై డాక్టర్ థామస్‌ను అభ్యర్థిగా ప్రకటించడంతో అంగీకరించారు.

చెన్నై సిటీ ఫెర్టిలిటీ సెంటర్ ఛైర్మన్‌గా...: థామస్ తిరుపతి ఎస్వీ యూనివర్సిటీలో పీజీ బయోటెక్నాలజీ 1997 పూర్తి చేశాడు. కర్ణాటక యూనివర్సిటీలో బయో టెక్నాలజీలో డాక్టరేట్ పొందాడు. ఫిలో సొసైటీ ఆఫ్ ప్రొటెక్టివ్ బయోటెక్నాలజీని పూర్తి చేశాడు. చెన్నై ఫెర్టిలిటీ సెంటర్ చైర్మన్గా ప్రస్తుతం వ్యవహరిస్తున్నారు. చెన్నైతో సహా హైదరాబాదు, కేరళ, కలకత్తా తిరుపతి వంటి నగరాలలో ఈ సెంటర్లు ఉన్నాయి. గతంలో చిత్తూరు ఎంపీ సీటు కోసం ప్రయత్నించినట్లు సమాచారం. చివరికి ఈయన గంగాధర నెల్లూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ బాధ్యతలను టిడిపి అధిష్టానం అప్పగించింది.

సమిష్టిగా పనిచేసి గెలిపించాలి

గంగాధర నెల్లూరు నియోజకవర్గ నాయకులను చంద్రబాబు నాయుడు అందరూ కలిసికట్టుగా పనిచేసి టిడిపి అభ్యర్థిని గెలిపించాలని కోరినట్లు తెలుగుదేశం పార్టీ నాయకులు చెప్పారు. అమరావతిలో జీడీ నెల్లూరు నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ థామస్ ను ప్రకటించిన క్రమంలో నియోజకవర్గ ప్రముఖ నాయకులతో కార్యకర్త లతో ఆయన సమావేశం అయ్యారు. నియోజకవర్గంలో ఉన్న ప్రాంతాలు అధికంగా ఉన్నాయి, ఇప్పుడు నియోజకవర్గం ఇన్చార్జి కూడా నియమించడం జరిగింది .వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థిని గెలిపించాలి, పార్టీ జెండాను ఎగిరి వేయాలి. గౌరవంగా ముందుకు సాగాలి అని వారికి అందరూ కష్టపడి పని చేయాలని కోరినట్లు గంగాధర నెల్లూరు కోఆర్డినేటర్ చిట్టిబాబు నాయుడు మీడియాకు తెలియజేశారు.

అందరినీ కలుపుకొని పార్టీ అభివృద్ధికి పనిచేస్తా

మాజీ ముఖ్యమంత్రి టిడిపి నేత నాపై నమ్మకాన్ని ఉంచి జీడీ నెల్లూరు నియోజకవర్గ బాధ్యతలను అప్పగించారు. వారి నమ్మకాన్ని వమ్ము చేయను .ఆరు మండలాలు నాయకులను కలుపుకొని పార్టీ అభివద్ధికి కషి చేస్తా, ఈసారి జీడి నెల్లూరులో తెలుగుదేశం పార్టీ జెండాను కార్యకర్తలతో కలిసి ఎగిరి వేస్తా **-డాక్టర్ థామస్, గంగాధర నెల్లూరు నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జ్**

ప్రజా సంక్షేమమే సీఎం జగన్ లక్ష్యం



ప్రజాశక్తి-పాలసముద్రం: ప్రజా సంక్షేమమే జగనన్న లక్ష్యమని డిప్యూటీ సీఎం నారాయణస్వామి అన్నారు. మంగళవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా కేజే పురం సచివాలయ పరిధిలో ఆయన ప్రతి ఇంటికీ వెళ్లి ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఏ రాష్ట్రంలో లేని విధంగా మన రాష్ట్రంలో పేదవారికి నవరత్న పథకాలు అమలు చేస్తున్న ఏకైక ప్రభుత్వం వైసీపీ అన్నారు. అన్ని వర్గాల వారు సహకరిస్తేనే నేను ఎమ్మెల్యే అయ్యానని నాకు ప్రజలందరూ కావాలన్నారు. జగనన్న ప్రభుత్వంలో ప్రతి పేదవాడికి లబ్ధి చేకూరుతున్నదని, ఈసారి ఎన్నికల్లో జగనన్న ప్రభుత్వాన్ని గెలిపించడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ శివ ప్రకాష్ రాజు, మండల కన్వీనర్ తులసి యాదవ్, జడ్పిటిసి అన్బలగన్, వైస్ ఎంపీపీ శేఖర్ మండడి, ఇందిరమ్మ, గాలి మహేష్ నాయుడు పాల్గొన్నారు.

బంగారుపాళ్యం: అర్హత ప్రమాణాలతో అందరికీ సంక్షేమ ఫలాలు అందిస్తున్నట్లు పూతలపట్టు శాసనసభ్యులు ఎంఎస్ బాబు అన్నారు. మంగళవారం మండలంలోని నలగంపల్లి సచివాలయంలో గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమం ఎంపీడీవో హరిప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ పాలకూర రామచంద్ర రెడ్డి, ఎంపీపీ అమరావతి, వైస్ ఎంపీపీ శిరీష్ రెడ్డి, జడ్పిటిసి సోమశేఖర్, పలువురు మండల స్థాయి అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

'డిప్యూటీ సిఎంను విమర్శిస్తే సహించేది లేదు'

ప్రజాశక్తి-చిత్తూరుఅర్బన్: ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి స్థాయిని దిగజార్చే విధంగా మండలంలో కొంతమంది వైసిపి నేతలు దిగజారుడు రాజకీయాలు చేస్తున్నారని పెనుమురు మండల వైసిపి మహిళా అధ్యక్షురాలు యశోద ఆగ్రహం వ్యక్తం చేశారు. డిప్యూటీ సీఎం నారాయణస్వామిని విమర్శించే స్థాయి ఎవరికీ లేదని అన్నారు. మంగళవారం చిత్తూరు ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ కొంతమంది వైసిపిలో ఉంటూ పార్టీకే ద్రోహం చేస్తున్నారని విమర్శించారు. మండలంలో అభివద్ధి పనులు చేయనికుండా అడ్డుపడుతూ డిప్యూటీ సీఎంకు వ్యతిరేకంగా ఉన్న ఓవర్గానికి కొమ్ముకాస్తున్నారన్నారు. తిరుపతిలో ప్రెస్‌మీట్ పెట్టి డిప్యూటీ సీఎం నారాయణస్వామికి టికెట్ ఇస్తే పార్టీకి పనిచేయమని కొందరు చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఎవరు ఉన్నా లేకపోయినా డిప్యూటీ సీఎం నారాయణ స్వామి అత్యధిక మెజార్టీతో గెలుస్తారని ధీమా వ్యక్తం చేశారు. సమావేశంలో మండల కన్వీనర్ విజయ్ కుమార్ రెడ్డి, కష్ణా రెడ్డి, కమలాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

భూమి కాజేస్తున్నారు.. న్యాయం చేయండి

ప్రజాశక్తి-చిత్తూరుఅర్బన్: సర్వే నెంబర్ 51/7లోని 95సెంటర్ల సెటిల్‌మ్మెట్ భూమిని తెలుగుదేశం కార్పొరేటర్ శ్రీదేవి, ఆమె భర్త రవిలు అక్రమంగా కాజేయాలని చూస్తున్నారంటూ చిత్తూరు రూరల్ మండలం బండపల్లికి చెందిన బాధితురాలు కన్నమ్మ, సునీల్ మీడియాను ఆశ్రయించారు. మంగళవారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బాధితురాలు కన్నమ్మ మాట్లాడుతూ తమకు పూర్వికుల నుండి లభించిన 95సెంటర్ల సెటిల్‌మ్మెట్ భూమిని కాజేసేందుకు కార్పొరేటర్ భర్త రవి తమకుటుంబంపై దౌర్జన్యం చేస్తున్నట్లు తెలిపారు. రెవెన్యూ అధికారులు సర్వే అధికార్లును అడ్డుకోవడమే కాకుండా తమను బెదిరింపులకు గురి చేస్తున్నాడని రెవిన్యూ ఉన్నతాధికారులు తమకు న్యాయం చేయాలని కోరారు.

పాఠశాల తనిఖీ

ప్రజాశక్తి-సోమల: స్థానిక మండల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను ఇన్‌ఛార్జ్ ఎంఈఓ నిరంజన్ కుమార్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం పాఠశాల వసతి, జేవీకే పంపిణీ, మధ్యాహ్న భోజన నిర్వహణ తదితర అంశాలపై అడిగి ఆయన తెలుసుకుని విద్యార్థుల హాజరు రికార్డులను పరిశీలించారు. మండలంలోని అన్ని ప్రభుత్వ ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల విద్యార్థులకు మంగళవారం మధ్యాహ్న భోజనం, కోడి గుడ్లు, రాగిజావను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఎల్లయ్య, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

రక్తహీనత ఉన్న పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ

ప్రజాశక్తి-చిత్తూరుఅర్బన్: పోషకార లోపం, రక్తహీనత లోపం ఉన్న పిల్లలను గుర్తించి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా ఇమునైజేషన్ అధికారి డాక్టర్ రవిరాజు ఆదేశించారు. మంగళవారం స్థానిక వైద్యఆరోగ్యశాఖ జిల్లా కార్యాయలంలో జిల్లాలలో మే నెలలో జరిగిన 01 మాత మరణం పైన సంబంధిత ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు, సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా డాక్టర్ రవిరాజు మాట్లాడుతూ తక్కువ బరువుతో పుట్టిన పిల్లలు, నెలలు నిండకుండానే పుట్టిన పిల్లలు, పోషకాహార లోపం, రక్తహీనతతో పుట్టిన పిల్లల పట్ల వైద్యాధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. హైరిస్క్ పిల్లలను సంబంధిత వైద్య నిపుణుల వద్దకు సకాలంలో రెఫర్ చేసి శిశుమరణాలను నివారించాలన్నారు. గైనకాలజిస్ట్ డాక్టర్ ఉషశ్రీ, డాక్టర్ మీనా కుమారి, శిరీషకో–ఆర్డినేటర్, రేణుకప్రభ ఎఎన్‌ఎంలు, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

ప్రజాశక్తి-సోమల: మండలంలో ఖాళీగా ఉన్న మూడు వాలంటరీ పోస్టుల భర్తీకి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్టు ఎంపీడీవో నాగరాజు మంగళవారం తెలిపారు. అనంతరం ఎంపీడీవో మాట్లాడుతూ మేజర్ పంచాయతీ కేంద్రమైన కందూరులోని కోనేటి వీధిలో ఒకటి, 81 చిన్న ఉప్పరపల్లి, పొదలకుంటపల్లి పంచాయతీలలో ఒక్కొక్కటి వాలంటరీ పోస్టులు ఖాళీగా ఉన్నాయని చెప్పారు. అర్హులైన వారు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని ఈనెల 21, 22వ తేదీలలో ఇంటర్వ్యూలను నిర్వహించి, అర్హులైన వారిని ఎంపిక చేయడం జరుగుతుందన్నారు.

నగరి: మునిసిపల్ పరిధిలో ఖాళీగా ఉన్న వాలంటీర్ పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు మునిసిపల్ కమిషనర్ వెంకట్రామిరెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మునిసిపల్ పరిధి 6వ వార్డు వికేఎస్ లేఅవుట్ 3వ వీధి (ఎస్సీ), 12వ వార్డు బీటీఎం వీధి (జనరల్), 24వ వార్డు అన్నామెయిన్ రోడ్డు (జనరల్ మహిళ), 25వ వార్డు గాండ్ల వీధి (జనరల్), 27వ వార్డు చింతలపట్టెడ దళితవాడ (జనరల్) పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు. 10వ తరగతి, ఆపై విద్యార్హత కలిగి, వయస్సు 18 నుంచి 35 సంవత్సరాలలోపు ఉన్న వారు ఈ నెల 18వ తేదీ లోపు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలన్నారు. 21, 22 తేదీల్లో ఇంటర్వ్యూ నిర్వహిస్తామన్నారు. 23 తేదీ లోపు ఎంపిక చేసిన వాలంటీర్లకు సమాచారం అందుతుందని, 24వ తేదీ నుంచి బాధ్యతలు అప్పగిస్తామన్నారు.

పలమనేరు: మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డుల్లో ఖాళీగా ఉన్న 16 వాలంటీర్ పోస్టులకు అర్హులైన అభ్యర్థులు దరఖాస్తులు ఆన్‌లైన్‌లో అప్లై చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ కిరణ్ కుమార్ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆన్లైన్లో దరఖాస్తు చేసుకునేవారు ఈనెల 13 నుంచి 16వ తేదీ వరకు గడువుందని ఇంటర్వ్యూలు 21వ తేదీ ఉదయం 11 గంటలకు మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించబడునని తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు మరిన్ని వివరాలకు స్థానిక మున్సిపల్ కార్యాలయంలో సంప్రదించవచ్చునని తెలిపారు.

విద్యా కానుక కిట్ల పంపిణీ

ప్రజాశక్తి-పెనుమూరు: స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు జగనన్న విద్యా కానుక కిట్లను మంగళవారం ఎంఈఓ రుస్సేంద్రబాబు, పాఠశాల హెచ్‌ఎం వెంకటేశ్వరనాయుడు ఆధ్వర్యంలో జడ్పిటిసి సభ్యులు జి. దొరస్వామి యాదవ్, సింగిల్ విండో అధ్యక్షులు కారేటి గోవిందరెడ్డి, నియోజకవర్గ అధికార ప్రతినిధి కంచర్ల చక్రవర్తి నాయుడు చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో నీలకంఠేశ్వర రెడ్డి మాట్లాడుతూ మండలంలో 2503 మంది విద్యార్థులకు పంపిణీ చేసినట్లు చెప్పారు. పెనుమూరు ఎంపీటీసీ సభ్యురాలు సుభాషిణి, వైస్ ఎంపీపీ కోదండన్, పెనుమూరు మార్కెట్ కమిటీ మాజీ వైస్ ఛైర్మన్ జ్యోతినాథ్, మాజీ సర్పంచ్ ఈశ్వర్ రెడ్డి, భూపతి నాయుడు, పంచాయతీ కార్యదర్శి పాల్గొన్నారు.

వెదురుకుప్పం: స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు వెంకటరమణా రెడ్డి ఆధ్వర్యంలో జగనన్న విద్యాకానుకను మంగళవారం మండలం పరిషత్ అధ్యక్షురాలు బండి నాగరాణి, స్థానిక ఎంపీటీసీ సభ్యురాలు రాధిక, స్థానిక సర్పంచ్ శిల్పా, తల్లి దండ్రుల కమిటీ అధ్యక్షులు, ఉపాధ్యాయ బందం చేతుల మీదుగా విద్యార్థులకు అందించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యులు సి.సుకుమార్, విద్యార్థులు హాజరయ్యారు.

మహిళపై కత్తితో దాడి

ప్రజాశక్తి-వెదురుకుప్పం: మహిళపై కత్తితో దాడి చేసిన సంఘటన మండలంలో మంగళవారం చోటుచేసుకుంది. కార్వేటి నగరం సీఐ చంద్రశేఖర్ వివరాల మేరకు... మండలంలోని పచ్చికాపలం గ్రామం దాసరి కాలనీకి చెందిన గీత(28) రేణిగుంటకు చెందిన చంటి (35) తో గత 10 సంవత్సరాలుగా వివాహేతర సంబంధం ఉంది. గీత మొదటి భర్తకు కలిగిన ఇద్దరు పిల్లలతో దాసరి కాలనీలో జీవనం సాగిస్తోంది. అనంతరం గీత చంటితో పిల్లలు పెద్దయ్యారు. ఇక వివాహేతర సంబంధం వద్దన్నందుకు, పెళ్లి కూడా చేసుకోకుండా నిన్ను నమ్ముకుని రేణిగుంట నుంచి పచ్చికాపల్లం వచ్చి జీవిస్తున్న నన్ను ఇప్పుడు ఎందుకు వద్దంటున్నావని ఆగ్రహించిన చంటి వాగ్వాదంలో మాటకు మాట పెరిగి గీతను కత్తితో పొడిచాడు. దీంతో గాయపడిన గీతను స్థానికులు హుటాహుటిన చికిత్స నిమిత్తం తిరుపతి రుయా ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

ఉరివేసుకొని వ్యక్తి మృతి

ప్రజాశక్తి-నగరి: ఉరివేసుకొని వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలో మంగళవారం చోటుచేసుకుంది. ఎస్ఐ రాజాకుల్లాయప్ప కథనం మేరకు వివరాలు...మహారాష్ట్ర, పూణె నుంచి చెన్నైకి ఎరగడ్డల లోడుతో లారీని నడుపుకుంటూ వచ్చిన ఉమేష్(35) రెండురోజుల క్రితం వడమాలపేట వద్ద డివైడర్‌ను ఢీకొట్టడంతో లారీ ముందుభాగం కాస్త దెబ్బతినింది. అలాగే లారీని నడుపుకుంటూ రాగా నగరి మండలం తడుకుపేట వద్ద రిపేరై ఆగిపోయింది. దీంతో ఉమేష్ యజమానికి సమాచారం అందించి లారీని వదలి వెళ్లిపోయాడు. లారీ యజమాని మరో డ్రైవర్‌ను తనతోపాటు తీసుకువచ్చి లారీలో ఉన్న ఎరగడ్డలలోడును తీసుకెళ్లాడు. రిపేరైన లారీని బాగు చేసుకొని రమ్మని ఆ డ్రైవర్‌ను లారీవద్దే వదలి వెళ్లాడు. సోమవారం లారీవద్దకు ఉమేష్ తిరిగి వచ్చాడు. అతన్ని లారీవద్ద వదలి కొత్త డ్రైవర్ మెకానిక్‌ను తీసుకురావడానికి వెళ్లాడు. మెకానిక్‌ను తీసుకువచ్చి చూడగా లారీ వద్ద ఉమేష్ కనిపించలేదు. మళ్లీ ఎక్కడికో వెళ్లిపోయాడని అనుకొని అతను లారీ కొంతమేరకు రిపేరు కాగా లారీలోనే నిద్రించాడు. మంగళవారం ఉదయం కాలకృత్యాలు తీర్చుకోవడానికి డాబా వెనుకకు వెళ్లిన సమయంలో అక్కడ ఉమేష్ ఉరివేసుకొని మృతిచెంది ఉండటాన్ని గమనించాడు. పోలీసులకు సమాచారం అందించగా వారు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఏరియా ఆస్పత్రికి తరలించి విచారణ చేపట్టారు.

టీడీపీ పాలనలో గీత కార్మికులకు సంక్షేమ ఫలాలు

ప్రజాశక్తి-బంగారుపాళ్యం: తెలుగుదేశం పాలనలోనే గీత కార్మికులకు సంక్షేమ ఫలాలు అందాయని తెలుగుదేశం రాష్ట్ర గీత కార్మికుల సమన్వయకర్త తాతా జయ ప్రకాష్ అన్నారు. మంగళవారం ఆయన మండలంలోని నలగంపల్లి గ్రామంలో ప్రమాదంలో గాయాలై విశ్రాంతి తీసుకుంటున్న నాగరాజ గౌడ్‌ను పరామర్శించి యోగాక్షేమాలు అడిగి తెలుసుకొన్నారు. అనంతరం విలేకరుల సమావేశంలో తాతా జయప్రకాష్ మాట్లాడుతూ గత తెలుగుదేశం ప్రభుత్వంలో చంద్రబాబు రూ.105 కోట్లు మంజూరుచేసి గీత కార్మికులను ఆదుకొని అభివద్ధి చేశారని తెలిపారు. ఆదరణ పథకం ద్వారా గీత కార్మికులకు సైకిల్ , ఆర్థికంగా రూ.10 వేలు ఇచ్చి టీడీపీ ప్రభుత్వం ఆదుకున్నట్లు, ప్రస్తుత ప్రభుత్వం గీత కార్మికులకు ఈ 4 సంవత్సరాలలో ఎలాంటి సహాయం అందించలేదని చెప్పారు. మండల టిడిపి ప్రధాన కార్యదర్శి బుసాజనార్ధన్ గౌడ్, ఈడిగ బిసి సాధికార సభ్యులు రెడ్డెప్పగౌడ్, నలగాంపల్లి టిసియస్ ప్రెసిడెంట్ బాలాజీ గౌడ్, సంఘం నాయకులు మాధవరావు, గోపినాథ్, నాగయ్య పాల్గొన్నారు.

భానుమూర్తి రావుకు సన్మానం

ప్రజాశక్తి-సోమల: మండల కేంద్రమైన సదుం ఎంపీడీవో కార్యాలయంలో అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్‌గా పనిచేస్తున్న భానుమూర్తి రావు పదోన్నతిపై వడమాలపేట ఎంపీడీవోగా వెళుతుండటంతో ఆయన్ను స్థానిక ప్రజాప్రతినిధులు, సహచర ఉద్యోగులు మంగళవారం ఘనంగా శాలువ కప్పి సన్మానించి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో జడ్పీటీసీ సోమశేఖర రెడ్డి, ఎంపీపీ ఎల్లప్ప, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

నేడు మహాభారత ఉత్సవాలు ప్రారంభం

ప్రజాశక్తి-పెనుమూరు: పర్యాటక కేంద్రమైన పులిగుండు వద్ద బుధవారం నుంచి మహాభారత ఉత్సవాలు రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మహాసముద్రం జ్ఞానేంద్ర రెడ్డి, వైసీపీ మండల అధ్యక్షులు సురేష్ రెడ్డి ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ ధర్మకర్త ఎం.ప్రతాపరెడ్డి మంగళవారం తెలిపారు. అనంతరం ఆలయ ధర్మకర్త మాట్లాడుతూ బుధవారం ధ్వజారోహనంతో ఉత్సవాలను ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. పరిసర గ్రామస్తులు, మండల ప్రజలు పాల్గొని ఈ ఉత్సవాలను విజయవంతం చేయాలని కోరారు.

దోమలను అరికట్టాలి



యాదమరి

ప్రజాశక్తి-యాదమరి: దోమలను అరికడదాం మలేరియా నుంచి బయటపడదాం అని యాదమరి కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ లక్ష్మీనారాయణ ప్రజలకు పిలుపునిచ్చారు. మంగళవారం మలేరియా మాస ఉత్సవాల్లో భాగంగా యాదమరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని పిల్లారిపెంట గ్రామంలో సిహెచ్ఓ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సిహెచ్ఓ ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ దోమలు పుట్టకుండా, కుట్టకుండా చేయగలిగితే మలేరియా నుంచి బయటపడవచ్చు అన్నారు. ప్రతి శుక్రవారం డ్రైడే పాటించాలని, అలాగే వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో దోమల వ్యాప్తిని అరికట్టవచ్చున్నారు. నిరుపయోగమైన రుబ్బురోలు, కొబ్బరి చిప్పలు, పాత టైర్లు లాంటివి నివాస గహాలకు దూరంగా ఉంచాలన్నారు. వర్షాకాలంలో తప్పనిసరిగా దోమతెరలు వాడాలని అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మహిళా ఆరోగ్య కార్యకర్త అపర్ణ శిల్ప, ఆశ రూబీ, గ్రామస్తులు పాల్గొన్నారు.

బైరెడ్డిపల్లి: మలేరియా మాసోత్సవాల్లో భాగంగా బైరెడ్డిపల్లిలో హెల్త్ ఎడ్యుకేటర్ సావిత్రి ఆరోగ్యంపై అవగాహన కల్పిస్తూ మలేరియా నివారణకు ప్రతి ఒక్కరూ ఇంటి ఆవరణలో మురికి నీరు నిలువ లేకుండా, చెత్తాచెదారం పనికిరాని వస్తువులు, పిచ్చి మొక్కలు, టైర్లు తదితర లేకుండా శుభ్రంగా చూసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో లక్ష్మి మోబిన, రాజేశ్వరి, జయమ్మ, భారతి పాల్గొన్నారు.

నగరి: పారిశుధ్యం పాటించడంతో వ్యాధులను నివారించవచ్చని జిల్లా మలేరియా అధికారి ఎల్ శ్రీనివాసులు అన్నారు. మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ కె.వెంకట్రామిరెడ్డి ఆధ్వర్యంలో 'కీటక జనిత వ్యాధులు–నివారణ" అనే అంశంపై నిర్వహించిన ఓరియంటేషన్ శిక్షణా కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. కార్యక్రమంలో పుత్తూరు మలేరియా సబ్ యూనిట్ అధికారి జి.మోహన్ బాబు, ఇన్‌ఛార్జ్ శానిటరీ ఇన్‌స్పెక్టర్ కెజి పురుషోత్తం, పర్యవేక్షకులు హుస్సేనమ్మ, వైద్యసిబ్బంది, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

గంగాధర నెల్లూరు: ప్రతి ఇంటిలో ఫ్రైడే డ్రైడేగా పాటించాలని డాక్టర్ ప్రశాంత్ పిలుపునిచ్చారు. మంగళవారం మండలంలోని తూగుండ్రం పీహెచ్‌సీ పరిధిలోని బుక్కాపట్నంలో ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రాంలో భాగంగా ఆయన మలేరియా నివారణ మాసోత్సవంపై ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఆరోగ్య విద్యాధికారి రాజేంద్రప్రసాద్, సూపర్‌వైజర్ వరలక్ష్మి , సిహెచ్ఓలు మౌనిక, అనూష, సరళ, ప్రభావతి, హెల్త్ సెక్రటరీ సరళ, 104 సిబ్బంది, ఆశ కార్యకర్తలు, వాలంటీర్లు పాల్గొన్నారు.

గంగాధర నెల్లూరు

IN THE COURT OF THE I[st] ADDL. JUNIOR CIVIL JUDGE COURT, CHITTOOR
O.S.No. 922 of 2022

Between:
K.Ravi ...**Plaintiff**
And:
M.Uma and others ...**Defendants**

SUIT SUMMONS TO THE DEFENDANT NO.2 AND 3

To:
1.M.Revanth,S/o Late M.V.Ramesh Kumar-**(D2)**
D.No.4-1978/5C,Sanjeevini Cross,
Durganagar Colony,Chittoor Town and District.
2.M.Pujitha,S/o Late M.V.Ramesh Kumar-**(D3)**
D.No.4-1978/5C,Sanjeevini Cross,
Durganagar Colony,Chittoor Town and District.

Please take summons that the above suit O.S.No.922 of 2022 for recovery of the promissory note debt on the file of the above said court, is filed by the plaintiff against both of you and another. The said suit stands posted to 23-06-2023 for your apperance before the above said Hon'ble Court. Please attend before the above said court on **23-06-2023 at 10.30 a.m** either in person or through your counsel and to file your objections if any, failing which the matter will be decided exparte.

Sd/-C.SURESH REDDY
Advocate for Plaintiff
Place: Chittoor, Date : 12.06.2023

IN THE COURT OF THE I[st] ADDL. JUNIOR CIVIL JUDGE COURT, CHITTOOR
I.A.No. 875 of 2022
O.S.No. 922 of 2022

Between:
K.Ravi ... **Petitioner/Plaintiff**
And:
M.Uma and others
...**Respondents/Defendants**

NOTICES TO THE RESPONDENT NO.2 AND 3

To:
1.M.Revanth,S/o Late M.V.Ramesh Kumar-**(R2)**
D.No.4-1978/5C,Sanjeevini Cross,
Durganagar Colony,Chittoor Town and District.
2.M.Pujitha,S/o Late M.V.Ramesh Kumar-**(R3)**
D.No.4-1978/5C,Sanjeevini Cross,
Durganagar Colony,Chittoor Town and District.

Please take notice that the petitioner/Plaintiff filed the above petition in I.A.No.875 of 2022 seeking attachment before Judgement in the above suit O.S.No.922 of 2022 on the file of the above said court,is filed by petitioner/plaintiff against both of you and another. The said petition stands posted to 23-06-2023 for your apperance before the above said Hon'ble Court. Please attend before the above said court on **23-06-2023 at 10.30 a.m** either in person or through your counsel and to file your objections if any, failing which the matter will be decided exparte..

Sd/-C.SURESH REDDY
Advocate for Plaintiff
Place: Chittoor, Date : 10.05.2023